ఇండస్ట్రీ 4.0 ఆగమనంతో అభివృద్ధి

• జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి



సదస్సును ప్రారంభిస్తున్న రెక్టార్ విజయకుమార్ రెడ్డి, తదితరులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఇండస్ట్రీ 4.0 ఆగమనంతో పారిశ్రామిక రంగం గణనీయమైన అభివృద్ధిని సాధిస్తున్నదని జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి అన్నారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అండ్ ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ (ఐఓఈఎం) అంశంపై గురువారం వర్సిటీలో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. తయారీ, నిర్వహణ పద్ధతులకు అధునాతన సాంకేతికతను జోడించడంతో పరిశ్రమల్లో సరికొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయన్నారు. సదస్సుకు హాజరైన వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్ మాట్లాడుతూ.. నాలెడ్జిని పంచుకోవడం, నెట్‌వర్కింగ్ కోసం ఇటువంటి సదస్సులు విలువైన అవకాశాలను అందిస్తాయన్నారు. ఈపరస్పర చర్చల ద్వారా, విద్యార్థులు ఇండస్ట్రీ నిపుణులతో సంభాషించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల మధ్య సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి సంప్రదాయ ఇంజనీరింగ్ రంగాలు వారధులుగా పనిచేస్తాయన్నారు. కలబురగిలోని పీడీయూ కళాశాల ప్రొఫెసర్ కుతుబుద్దీన్ మాట్లాడుతూ.. భారతదేశంలో వివిధ సంస్థలలో ఐఈఓఎం చాప్టర్లను స్థాపించడం ద్వారా విద్యార్థులను మరింత ప్రోత్సాహం అందించేందుకు వీలవుతుందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హితమ్)కళాశాల, నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(బీవీఆర్‌ఐటీ) ఆచార్యులు, విద్యార్థులు, ఐఈఓఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో జోనల్ రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్-2024

పంజాగుట్ట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ ఫర్ హోలిస్టిక్ డెవలప్మెంట్ ఆఫ్ హ్యూమానిటీ(శోధ్) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9వ తేదీల్లో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్టీయూ)లో రీసెర్చ్ ఫర్ రేడియంట్ భారత్ అనే థీమ్‌తో జోనల్ రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్-2024 జరుగనుంది. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన మూడు వందల మంది పరిశోధక విద్యార్థులు ఇందులో పాల్గొననున్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్, రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, శోధ్ జాతీయ కో కన్వీనర్ క్రతికొసేన్, రాష్ట్ర కన్వీనర్ ఎ.శ్రీధర్ వివరాలను వెల్లడించారు. అనంతరం జోనల్ రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్-2024 బ్రోచరును ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ కాంక్లేవ్‌లో యూజీసీ కార్యదర్శి ప్రొఫెసర్ మనీష్ ఆర్.జోషి, శ్రీహరికోట షార్ డైరెక్టర్ ఎ.రాజ రాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని వారు తెలిపారు. వివిధ అంశాలపై చర్చా గోష్ఠులు, ప్రముఖుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

సబ్-పోస్ట్ ఆఫీస్‌లో 'సర్వర్ డౌన్'

• రెండు రోజులుగా నిలిచిపోయిన సేవలు

అల్లాపూర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో ఉన్న సబ్-పోస్ట్ ఆఫీస్‌లో 'సర్వర్ డౌన్' కారణంగా రెండు రోజులుగా తపాలా సేవలు నిలిచిపోయాయి. అసలే నెల ఆరంభం కావడంతో సీనియర్ సిటిజన్స్, పొదుపు చేసుకునే ఖాతాదారులే కాకుండా సామాన్య తపాలా సేవలు వినియోగించుకునే వారికి ఇబ్బంది కలుగుతోందని వాపోతున్నారు. 2024వ సంవత్సరంలో, 5జీ స్పీడ్ కాలంలో కూడా 'సర్వర్ డౌన్' అంటూ ఇలా రోజుల తరబడి సేవలకు అంతరాయం కలగడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గమనించి మెరుగైన సేవలు అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

'కులగణనపై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం'



బషీర్‌బాగ్ చౌరస్తాలో మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

బర్కత్‌పుర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపట్టిన కులగణనపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడం దుర్మార్గమని, దీనిపై ఆయన తక్షణమే బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణనపై విమర్శించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని, దమ్ముంటే జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్‌లో బాబూ జగ్జీవన్‌రాం చౌరస్తాలో మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ కులగణన చూసి ఓర్వలేకనే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఈ పద్ధతి మార్చుకోకపోతే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన ఒక యజ్ఞంలా సాగుతుంటే రాజకీయ రంగు పూస్తున్నారని, అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గ్రేటర్ అధ్యక్షుడు ఎం. రాజేందర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహనాయక్, నాయకులు అర్జున్, మహేష్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

• ఇద్దరు నిర్వాహకుల అరెస్టు, • రూ.1.33 లక్షలు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి పేకాట స్థావరాలపై వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేసి, 13 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్‌కు చెందిన ఎన్నపూసల మల్లారెడ్డి ఫిల్మ్‌నగర్ పరిధిలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నాడు. యూసఫ్‌గూడకు చెందిన మహ్మద్ నయీముద్దీన్‌కు జూబ్లీహిల్స్ పరిధిలో పేకాట శిబిరం ఉంది. వీరిద్దరూ గుట్టుగా పేకాటరాయుళ్లను ఆహ్వానించి పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్య తన టీమ్‌తో రెండు స్థావరాలపై దాడులు చేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు.. జూబ్లీహిల్స్‌లో ఏడుగురు, ఫిల్మ్‌నగర్ పరిధిలో ఆరుగురు మొత్తం 13మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1.33లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లింక్ పంపి రూ.1.45 లక్షలు దోచేశారు

• ఫుడ్ ఆర్డర్ చేసి, క్యాన్సిల్ చేసిన బాధితురాలు
• స్క్రీన్ షేరింగ్, ఏపీకే లింక్ ద్వారా ఫోన్ హ్యాక్ చేసి డబ్బు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ ఆర్డర్ చేసి, క్యాన్సిల్ చేసిన మహిళను సంప్రదించిన సైబర్ నేరగాళ్లు, ఏపీకే లింక్‌ను పంపి ఆమె క్రెడిట్ కార్డు నుంచి రూ.1.45 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన గృహిణి (38) జెప్టో యాప్‌లో ఆహార పదార్థాలు ఆర్డర్ పెట్టింది. కొద్దిసేపటి తర్వాత ఆర్డర్‌ను క్యాన్సిల్ చేసింది. వెంటనే ఆమెను సంప్రదించిన సైబర్ నేరగాడు. జెప్టో సంస్థ ప్రతినిధిని అని చెప్పుకున్నాడు. మీరు క్యాన్సిల్ చేసిన ఆర్డర్ డబ్బు మీ ఖాతాలో జమ అయిందా లేదా అని ఆరా తీశాడు. మీ ఖాతాలో డబ్బు జమకాకుంటే ఏమి చేయాలో వీడియో కాల్‌లో చెబుతూ స్క్రీన్ షేరింగ్ చేయాలని సూచించాడు. అంతేకాకుండా లింక్‌ను పంపి అందులో వివరాలు నమోదు చేయాలని చెప్పాడు. లింక్‌ను తెరిచి ఆమె వివరాలు నమోదు చేసిన తర్వాత బ్యాంకు వివరాలు నమోదు చేయాలని కోరాడు. ఆమెకు అనుమానం వచ్చినా ఓటీపీ రాకుండా డబ్బు ఎక్కడికీ పోదు అన్న ధీమాతో క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేసింది. అయినా అనుమానంతో బ్యాంకు అధికారులను సంప్రదించి కార్డును బ్లాక్ చేయాలని సూచించింది. కానీ సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ ద్వారా మొబైల్‌ను హ్యాక్ చేసి, ఆమెతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలోనే క్రెడిట్ కార్డు నుంచి రూ. 1.45 లక్షలు వేరే ఖాతాకు బదిలీ చేశారు. దాంతో బాధితురాలు వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులకు, కుటుంబ సభ్యులకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

• మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే సులభంగా చికిత్స అందించవచ్చని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్, ఎస్సీఎస్సీ, సైబరాబాద్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో గురువారం మొబైల్ స్క్రీనింగ్ వాహనాన్ని ప్రారంభించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. జోన్ల వారీగా సిబ్బంది తమకు కేటాయించిన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఎస్సీఎస్సీ జనరల్ సెక్రటరీ రమేష్ కాజ, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ డాక్టర్ చిట్టిబాబు సుంకరవల్లితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ. 29, వంకాయ రూ.50, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.65, కాకరకాయ రూ.38, బీరకాయ రూ. 45, క్యాబేజీ రూ.37, బీన్స్ రూ.65, క్యారెట్ రూ.65, గోబిపువ్వు రూ.23, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.70, గోరు చిక్కుడు రూ.45, బీట్‌రూట్ రూ.50, క్యాప్సికం రూ.80, ఆలుగడ్డ రూ.37, కీర రూ.17, దోసకాయ రూ.40, సొరకాయ రూ.25, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.55, ఉల్లిగడ్డ రూ.45, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.38, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.70, లోబా రూ.45, ఆ కాకర కాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30వరకు ఉంటాయి.

బాలాజీనగర్‌లో ఫ్రీడం పార్కు ప్రారంభం



పార్కు ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులకు వెంకటేశ్వరస్వామి పటం బహూకరిస్తున్న కాలనీవాసులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ వెల్‌నెస్‌ను ప్రోత్సహించడానికి ఫ్రీడం పార్కును అభివృద్ధి చేసినట్టు జీఈఎఫ్ గ్రూప్ వైస్‌ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి, సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బాలాజీనగర్‌లోని హెచ్‌ఐజీ నివాసాల మధ్య రూ. 2.76 కోట్లతో అభివృద్ధి చేసిన ఫ్రీడం ఆయిల్ పార్కును గురువారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. జెమిని ఎడిబిల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఈ పార్కును అభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ కమ్యూనిటీని మరింత దగ్గరకు తీసుకురావడానికి ఇదొక వేదికగా నిలుస్తుందన్నారు. వాకింగ్, జాగింగ్, యాంఫీ థియేటర్, పిల్లలకు క్రీడా పరికరాలు, యోగా జోన్ ఏర్పాటు చేశామన్నారు. ఫ్రీడం పార్కు వినోదం, సామాజిక అనుసంధానం కోసం ఉపయోగపడుతుందన్నారు. కాలనీలో సకల సౌకర్యాలతో పార్కును అభివృద్ధి చేసినందుకు అతిథులకు అదే కాలనీకి చెందిన ఎవరెస్ట్ ఐస్‌క్రీం అధినేత యక్కంటి వెంకట్‌రెడ్డి శాలువాలతో సత్కరించి, వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వివేక్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ కార్యక్రమానికి కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో 50వేలకు పైగా సభ్యత్వాలు జరిగాయని, 8800002024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే లింకు వస్తుందని, అందులో వివరాలు నమోదుచేసి కూడా జాయిన్ కావచ్చన్నారు. సభ్యత్వం తీసుకొని దేశంలో బీజేపీని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో భగవంత్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

బాలానగర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మూసాపేటకు చెందిన నూకరాజు, మరో మహిళ ఇందిర కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు చికిత్సకోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా నూకరాజు రూ.18000, ఇందిరకు రూ. 24,000 మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఉరిటి వెంకట్రావ్



పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌ను సత్కరిస్తున్న ఉటిరి వెంకట్రావ్

చందానగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావ్ గురువారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్‌గౌడ్‌ను శాలువ, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న యూ పేర్వాస్ ప్రతినిధులు

రేపటి నుంచి జాతీయ సదస్సు

పంజాగుట్ట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(యూ పేర్వాస్), కాన్ఫిడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(కోర్వా)ల ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఈ నెల 9,10 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు జరుగనుంది. ఇందులో 12 రాష్ట్రాలకు చెందిన రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు వీవీ రావు, బద్రీనాథ్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, హనుమంతరావులు జాతీయ సదస్సు ఆర్‌డబ్ల్యూఏ పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. నగర్ శివారు ప్రాంతాలకు చెందిన గేటెడ్, హైరైజ్ కమ్యూనిటీలకు చెందిన ప్రతినిధులు విచ్చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని చెప్పారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, సైబర్ క్రైమ్స్, వేస్ట్ వాటర్, వ్యర్థాల రీసైకిల్, మాదక ద్రవ్యాల నిరోధం తదితర అంశాలపై చర్చించనున్నట్టు వారు తెలిపారు.

రోడ్లపై.. మురుగు పరుగు

- నెలల తరబడి పారుతున్న మురుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు





పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డుపై, వివిధ ప్రాంతాల్లో పారుతున్న మురుగునీరు

చందానగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజలు... వాహనదారులు రాకపోకలు సాగించే రద్దీ రోడ్డు.. అలాంటి రోడ్డులో మ్యాన్‌హోల్ నుంచి నెలల తరబడి మురుగు పొంగి పొర్లుతున్నా ఎవరు పట్టించుకోరు... ఈ మురుగులో నుంచే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. అయినా జలమండలి అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చందానగర్ డివిజన్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లో మ్యాన్‌హోల్స్ పొంగి మురుగు పారుతోంది. అయిన తమ బాధతను పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చందానగర్ జాతీయ రహదారి నుంచి అపర్ణ, పీజేఆర్ ఎన్‌క్లేవ్‌తో పాటు అమీన్‌పూర్‌కు రాకపోకలు వేల సంఖ్యలో వెళ్తూ వస్తుంటారు. ఈ రోడ్డు విస్తీర్ణం చిన్నదిగా ఉండటం ఓ కారణమయితే పొంగుతున్న డ్రైనేజీతో నిత్యం కాలనీల వాసులు నరకం చేస్తున్నారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్‌తో పాటు పలుకాలనీ మురుగు అపర్ణహిల్స్, మాధవపురి హిల్స్ హెచ్‌ఎంటీ హిల్స్ తదితర కాలనీలకు చెందిన డ్రైనేజీలు రోడ్లపై పారుతుండటంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటి పైపులైన్లు చిన్నవిగా ఉండటంతో రోడ్డు అంతా మురుగు పారుతోంది. దీంతో ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని పలువురు అంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని పలుకాలనీల వాసులు కోరుతున్నారు.

శాశ్వత పరిష్కారం చేయాలి



అపర్ణహిల్ పార్క్, మాదవపురి హిల్స్, హెచ్‌ఎంటీహిల్స్‌కు వెళ్లాలంటే మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నాం. నెలల తరబడి ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. చివరికి దేవాలయానికి వెళ్లాలన్నా మురుగునీటిలో నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. -కమలాకర్‌శర్మ, స్థానికుడు

వెంటనే మరమ్మతులు చేయాలి



పీజేఆర్ ఎన్‌క్లేవ్‌కు వెళ్లే మార్గంలో నెలల తరబడి మురుగు పారుతోంది. అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి. ఉదయం, సాయంత్రం వాహనాల రద్దీ ఉం టుంది. ఈ సమయంలో నడిచి వెళ్లే పాదచారులపై మరుగునీరు పడి ఇబ్బందులు పడుతున్నాం. ఇంత జరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన స్పందించి సమస్య పరిష్కరించాలి. -పవన్, స్థానికుడు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జయప్రకాష్‌నారాయణ నగర్, నాగార్జున ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

రెండోరోజూ ఇంటింటి సమగ్ర సర్వే

గచ్చిబౌలి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో రెండోరోజు ఇంటింటి సర్వేలో భాగంగా ఇళ్లలకు స్టిక్కర్లు వేశారు. అధికారులు, ఎన్యూమరేటర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధ, గురువారాల్లో ఇళ్లకు స్టిక్కర్లు వేసిన వివరాలు యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 49780, శేరిలింగంపల్లి సర్కిల్‌లో 66,631, చందానగర్‌లో 51,990, పటాన్‌చెరు 37,790 ఇళ్లకు స్టిక్కర్ల వేశారని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మొత్తం సుమారు 2,06191 ఇళ్లకు స్టిక్కర్లు వేశారని తెలిపారు. 55.16 శాతం ఇళ్లకు రెండు రోజుల్లో స్టిక్కర్లు వేయడం జరిగిందని ప్రజలు సిబ్బందికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. స్టిక్కర్లు వేయడం పూర్తైన తర్వాత సర్వే ఉంటుందన్నారు.

చందానగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలో ఆయా ఎన్యూమరేటర్లుకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి స్టిక్కర్లు అంటించారు. చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి పలు కాలనీలకు వెళ్లి స్టిక్కర్లు అంటించిన తర్వాత ఎన్యూమరేటర్లు సమాచారాన్ని సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఘనంగా లక్ష దీపోత్సవం



ప్రసంగిస్తున్న నారాయణమూర్తి ప్రవచనం

చందానగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో కార్తీకమాస లక్షదీపోత్సవం రెండవరోజు వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, హోమం. అర్చనలు చేశారు. సాయంత్రం నారాయణమూర్తి ప్రవచనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా కాలనీల మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం షష్ఠి సందర్భంగా చందానగర్‌లోని పలు ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్, అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని సుబ్రమణ్యస్వామికి అభిషేక అర్చనలు చేసి ఘనంగా కల్యాణం చేశారు. పూజల్లో ఆయా కాలనీల నుంచి భక్తులు పాల్గొన్నారు.

చందానగర్‌లో యువకుడి అదృశ్యం



ఐన్నీస్

చందానగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు ఇంటినుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగండ్ల అపర్ణ సైబర్ కమిటీలో నివాసం ఉండే శివకుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కుమారుడు ఐన్నీష్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మార్కులు తక్కువగా వస్తున్నాయని తల్లిదండ్రులు బుధవారం సాయంత్రం ఐన్నీష్‌ను మందలించారు. రాత్రి భోజనం అనంతరం ఐన్నీస్ తన గదిలోకి వెళ్లి పడుకున్నాడు.తల్లిదండ్రులు పడుకున్న తర్వాత ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు.

ఉదయం లేచిచూసిన తల్లిదండ్రులకు ఐన్నీస్ కనిపించ లేదు. దీంతో ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియక పోవడంతో తండ్రి చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఫుడ్‌స్టాల్స్ నిర్వాహకులు

ఆమెకు ఒక న్యాయం.. మాకు ఓ న్యాయమా?

- ఏమిటి వివక్ష సీఎం సారూ..!

రాయదుర్గం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం ఐటీసీ కోహినూర్ నాలెడ్జ్ సిటీ సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఫుడ్‌స్టాళ్లను అధికారులు తొలగించడంతో వ్యాపారులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. 10 ఏళ్ల నుంచి ఇక్కడే ఫుడ్‌స్టాల్స్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని ఇలా మా పొట్టకొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కుమారి అంటీకి ఫుడ్‌స్టాల్ పెట్టుకునేందుకు అనుమతులు ఇచ్చారని, ఆమె ఫుడ్‌స్టాల్ మరి రోడ్డు పైకి ఉంటుందని, మాది రోడ్డుకు దూరంగా రాళ్ల మధ్యలో ఉంటే ట్రాఫిక్‌కు అంతరాయం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు. కుమారి అంటీకి ఒక న్యాయం మాకు ఒక న్యాయమా? అని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు 11వ తేదీ వరకు స్టే ఇచ్చిన కూడా అధికారులు ఇలా గడువు ముగియక ముందే మా ఫుడ్‌స్టాల్స్‌ను తొలగించడం హేయమైన చర్యన్నారు. తాము తమ కుటుంబ జీవనాధారం ఇదేనని అలాంటివి తొలగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని కుమారి అంటీకి అనుమతులు ఇచ్చినట్టే తమకు వ్యాపారం చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.



డైమండ్ జూబ్లీ లోగోను ఆవిష్కరిస్తున్న దక్షిణమధ్యరైల్వే జీఎం, చిత్రంలో రైల్వే ఉన్నతాధికారులు, స్కౌట్స్ అధికారులు

'స్కౌట్ అండ్ గైడ్స్' ద్వారా యువతలో లీడర్‌షిప్

- దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని దక్షిణమధ్యరైల్వే ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ లోగోను దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆవిష్కరించారు. జీఎం మాట్లాడుతూ.. స్కౌటింగ్, గైడింగ్ ద్వారా నాయకత్వం, స్వావలంబన, సమాజ సేవ, పర్యావరణం పట్ల అవగాహన తదితర విలువలను యువతలో పెంపొందించవచ్చన్నారు. అనంతరం రైల్వే కాలనీలో నిర్వహించిన వాకథాన్ కార్యక్రమంలో సౌత్ లాలాగూడ రైల్వే హైస్కూల్ విద్యార్థులు, స్కౌట్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిషనర్ జీఆర్ఎస్ రావు, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ సీఎంఎం రావత్, అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, పీసీసీఎం పద్మజ, హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ విష్ణోయ్ పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో ఫ్రీడం పార్కు ప్రారంభం



అతిథులకు వేంకటేశ్వరస్వామి పటం బహూకరిస్తున్న కాలనీవాసులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ వెల్‌నెస్‌ను ప్రోత్సహించడానికి ఫ్రీడం పార్కును అభివృద్ధి చేసినట్టు జీఈఎఫ్ గ్రూప్ వైస్‌ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి, సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బాలాజీనగర్‌లోని హెచ్‌ఐజీ నివాసాల మధ్య రూ. 2.76 కోట్లతో అభివృద్ధి చేసిన ఫ్రీడం ఆయిల్ పార్కును గురువారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. జెమిని ఎడిబిల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఈ పార్కును అభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ కమ్యూనిటీని మరింత దగ్గరకు తీసుకురావడానికి ఇదొక వేదికగా నిలుస్తుందన్నారు. వాకింగ్, జాగింగ్, యాంఫీ థియేటర్, పిల్లలకు క్రీడా పరికరాలు, యోగా జోన్ ఏర్పాటు చేశామన్నారు. ఫ్రీడం పార్కు వినోదం, సామాజిక అనుసంధానం కోసం ఉపయోగపడుతుందన్నారు. కాలనీలో సకల సౌకర్యాలతో పార్కును అభివృద్ధి చేసినందుకు అతిథులకు వెంకట్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.

ఘనంగా ఛట్ పూజలు



ఛట్‌పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్‌పూజ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల పెద్దచెరువు వద్ద వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరభారతీయులు పవిత్రంగా జరుపుకునే ఛట్‌పూజను కార్తీకమాసంలోనే ఈ వేడుకను జరుపుకోవడం విశేషమని అన్నారు. ఛట్ పూజను దళచెట్ శక్తి సూర్యషష్ఠి అని కూడా అంటారని, మన పూర్వ పూజల్లో ఈ ఛట్‌పూజ ఒక్కటి అన్నారు. సూర్యుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ఆరాధిస్తారని తెలిపారు. వేలాదిమంది భక్తులు రావడంతో కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికి రాబోయే రోజుల్లో అన్ని సదు పాయాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ, రాజేందర్, లక్ష్మణ్, సురేష్‌నాయక్, ప్రభాకర్, తదిదరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

హైదర్‌నగర్, నవంబర్ 7 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లిలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 60 మంది లబ్ధిదారులకు రూ.24.60 లక్షలు మంజూరయ్యాయి. గురువారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, అక్తర్, శ్రీనివాస్, పోతుల రాజేందర్, కాశినాథ్‌యాదవ్, ఎండీ ఇబ్రహీం, అష్రప్, అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ పందులు, మల్లేశ్ పాల్గొన్నారు.

కులగణనపై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం



బషీర్‌బాగ్ చౌరస్తాలో మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

బర్కత్‌పుర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపట్టిన కులగణనపై బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడం దుర్మార్గమని, దీనిపై ఆయన తక్షణమే బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్ డిమాండ్ చేశారు. కులగణనపై విమర్శించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని, దమ్ముంటే జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్‌లో బాబూ జగ్జీవన్‌రాం చౌరస్తాలో మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ కులగణన చూసి ఓర్వలేకనే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఈ పద్ధతి మార్చుకోకపోతే బీజేపీ ఎపీలు, ఎమ్మెల్యేల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన ఒక యజ్ఞంలా సాగుతుంటే రాజకీయ రంగు పూస్తున్నారని, అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గ్రేటర్ అధ్యక్షుడు ఎం. రాజేందర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నర్సింహనాయక్, నాయకులు అర్జున్, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లింక్ పంపి రూ.1.45 లక్షలు దోచేశారు

- ఫుడ్ ఆర్డర్ చేసి, క్యాన్సిల్ చేసిన బాధితురాలు
- స్క్రీన్ షేరింగ్, ఏపీకే లింక్ ద్వారా ఫోన్ హ్యాక్ చేసి డబ్బు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ ఆర్డర్ చేసి, క్యాన్సిల్ చేసిన మహిళను సంప్రదించిన సైబర్ నేరగాళ్లు, ఏపీకే లింక్‌ను పంపి ఆమె క్రెడిట్ కార్డు నుంచి రూ.1.45 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన గృహిణి (38) జెప్టో యాప్‌లో ఆహార పదార్థాలు ఆర్డర్ పెట్టింది. కొద్దిసేపటి తర్వాత ఆర్డర్‌ను క్యాన్సిల్ చేసింది. వెంటనే ఆమెను సంప్రదించిన సైబర్ నేరగాడు. జెప్టో సంస్థ ప్రతినిధిని అని చెప్పుకున్నాడు. మీరు క్యాన్సిల్ చేసిన ఆర్డర్ డబ్బు మీ ఖాతాలో జమ అయిందా లేదా అని ఆరా తీశాడు. మీ ఖాతాలో డబ్బు జమకాకుంటే ఏమి చేయాలో వీడియో కాల్‌లో చెబుతూ స్క్రీన్ షేరింగ్ చేయాలని సూచించాడు. అంతేకాకుండా లింక్‌ను పంపి అందులో వివరాలు నమోదు చేయాలని చెప్పాడు. లింక్‌ను తెరిచి ఆమె వివరాలు నమోదు చేసిన తర్వాత బ్యాంకు వివరాలు నమోదు చేయాలని కోరాడు. ఆమెకు అనుమానం వచ్చినా ఓటీపీ రాకుండా డబ్బు ఎక్కడికీ పోదు అన్న ధీమాతో క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేసింది. అయినా అనుమానంతో బ్యాంకు అధికారులను సంప్రదించి కార్డును బ్లాక్ చేయాలని సూచించింది. కానీ సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ ద్వారా మొబైల్‌ను హ్యాక్ చేసి, ఆమెతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలోనే క్రెడిట్ కార్డు నుంచి రూ. 1.45 లక్షలు వేరే ఖాతాకు బదిలీ చేశారు.

దాంతో బాధితురాలు వెంటనే సైబర్ క్రైం పోలీసులకు పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బషీర్‌బాగ్ చౌరస్తాలో మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి



జవహర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైన్‌షాప్ ముందు గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని ఓ వైన్‌షాప్ ముందు గురువారం ఉదయం ఓ వ్యక్తి పడి ఉండటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వచ్చి చూడగా సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు ఉన్న ఆ వ్యక్తి మృతిచెంది ఉన్నాడు. అతడి ఆచూకి ఎవరికైన తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని స్థానికులకు పోలీసులు సూచించారు.



పేకాట స్థావరంలో పోలీసులకు పట్టుబడ్డ నిందితులు

పేకాట స్థావరాలపై వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- ఇద్దరు నిర్వాహకుల అరెస్టు, రూ. 1.33 లక్షలు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి పేకాట స్థావరాలపై వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేసి, 13 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్‌కు చెందిన ఎన్నపూసల మల్లారెడ్డి ఫిల్మ్‌నగర్ పరిధిలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నాడు. యూసఫ్‌గూడకు చెందిన మహ్మద్ నయీముద్దీన్‌కు జూబ్లీహిల్స్ పరిధిలో పేకాట శిబిరం ఉంది. వీరిద్దరూ గుట్టుగా పేకాటరాయుళ్లను ఆహ్వానించి పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్య తన టీమ్‌తో రెండు స్థావరాలపై దాడులు చేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు.. జూబ్లీహిల్స్‌లో ఏడుగురు, ఫిల్మ్‌నగర్ పరిధిలో ఆరుగురు మొత్తం 13 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1.33లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మొబైల్ స్క్రీనింగ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

పోలీసులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే సులభంగా చికిత్స అందించవచ్చని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ఎస్సీఎస్సీ, సైబరాబాద్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో గురువారం మొబైల్ స్క్రీనింగ్ వాహనాన్ని ప్రారంభించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. జోన్ల వారీగా సిబ్బంది తమకు కేటాయించిన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఎస్సీఎస్సీ జనరల్ సెక్రటరీ రమేష్ కాజ, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ డాక్టర్ చిట్టిబాబు సుంకరవల్లితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వారాంతపు సంత.. కూరగాయలకు లేదు చింత

● కుత్బుల్లాపూర్‌లో ఏరోజు ఎక్కడంటే..



షాపూర్‌నగర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీల్లో వారాంతపు సంతలతో ప్రజలకు తాజా కూరలతో పాటు, వారానికి సరిపడ తాజా కూరలు కొనుగోలు చేస్తూ ఎక్కువ సమయం వృథా కాకుండా ఇళ్లముంగిళ్లలోనే కొనుగోలు చేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ సంతలు ఉండేవి కావు. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా వారాంతపు సంతలు, మొబైల్ మార్కెటింగ్ అందుబాటులోకి వచ్చాయి. గతంలో కూరగాయల కొనుగోలుకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించి దూరప్రాంతానికి మార్కెట్లు, రైతుబజార్లకు వెళ్ళి గంటలకొద్దీ సమయం వెచ్చించాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అరగంటలోనే అన్నీ సమకూరుతున్నాయంటున్నారు. బిజిలైఫ్‌లో అంతసమయం కేటాయించే పరిస్థితి ప్రజలకు లేదు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జంట సర్కిళ్ళ గాజులరామారాం, కుత్బుల్లాపూర్



కూరగాయలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

సూరారం, గాజులరామారం డివిజన్‌ల పరిధిలోని వారాంతపు సంతలు

● ఆదివారం	కైసర్‌నగర్, ఎన్ఎల్‌బి నగర్‌లలో
● సోమవారం	శ్రీనివాస్‌నగర్, సుభాష్‌చంద్రబోస్‌నగర్
● మంగళవారం	సంజయ్‌గాంధీనగర్, ద్వారకానగర్
● బుధవారం	మార్కండేయనగర్, హెచ్ఏఎల్‌కాలనీ
● గురువారం	గాజులరామారం, వల్లభాయ్‌పటేల్‌నగర్
● శుక్రవారం	దేవేందర్‌నగర్
● శనివారం	చంద్రగిరినగర్, బాలాజీ లేఅవుట్‌లలో

లలో వారాంతపు సంతలు జరుగుతున్నాయి. ఒక్కోరోజు ఒక్కో కాలనీ, బస్తీల్లో సంతలను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల చిరువ్యాపారులకు ఉపాధితో పాటు ప్రజలకు అవసరమైన తాజా కూరలు మొదలైనవి అందిస్తున్నారు.

సరసమైన ధరలకే కూరగాయలు

వారాంతపు సంతల్లో సరసమైన ధరలకు లభించే కూరగాయల్లో టమోటా, ఆలూ, మునగ, వంకాయ, బీరకాయ, దొండ, బెండకాయలు, బీన్స్ వంటివి తక్కువ ధరలకే లభిస్తాయి. వీటితో చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంతో పాటు కూరగాయలు తక్కువ ధరలకే వస్తున్నాయి. తాజా కూరలతో మనకు కావాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, జింక్, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు లభ్యమవుతాయి. నాన్‌వేజ్ కన్నా, ఆకు కూరలు, కూరగాయలే శ్రేష్టమని వైదులు సూచిస్తున్నారు.

ఆకు కూరలతో పోషకాలు

అప్పటికప్పుడు తెచ్చిన ఆకు కూరలు తాజాగా ఉండడటమే కాక ధర కూడా తక్కువే. ఆకుకూరలు మానవ శరీరానికి ఎంతో శ్రేష్ఠమని వైద్యులు పేర్కొంటున్నారు. పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్ లిస్టులో ఆకుకూరలు ముందుంటాయి. ఇవి రోజు వారి ఆహారంలో తీసుకుంటే బరువు తగ్గడం, కంటి, ఆరోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆకుకూరల్లో బచ్చలి కూర, బ్రోకోలీ, క్యాలీఫ్లవర్, క్యాబేజీ వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు సమకూరుతాయి.

కూరగాయల అమ్మకమే జీవనాధారం



20 ఏళ్లుగా కూరగాయల వ్యాపారం పైనే ఆధారపడి జీవిస్తున్నాం. గతంలో కాలనీలు, బస్తీల్లో తిరిగి అమ్మేవారు. వారాంతపు సంతలు వచ్చిన తరువాత ఒక్కో రోజు, ఒక్కో కాలనీలో జరిగే సంతల్లో కూరగాయల అమ్మకం జరిపితే రోజుకి రూ.5 వందల నుంచి 7 వందల వరకు మిగులుతుంది. దీనిపైనే కుటుంబంలో నలుగురం ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపింది. - మణి

అక్రమ కెమికల్ గోదాములతో ప్రాణాలు పోతున్నా పట్టదా!

జీడిమెట్ల, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ నివాస ప్రాంతాల్లో విచ్చలవిడిగా కెమికల్ గోదాములు, అక్రమ పరిశ్రమలు వెలుస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలు వీటివల్ల పలు ఇబ్బందులకు గురవుతున్నాం బాబో అంటూ కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ, సంబంధిత విభాగాల అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ డివిజన్ ప్రాంతంలో గల రామిరెడ్డినగర్, ఎస్ఆర్‌నాయక్‌నగర్, అపురూపాకాలనీ, సాయిబాబానగర్, సుభాష్ నగర్, గంపలబస్తీ, భాగ్యలక్ష్మీ కాలనీ, వెంకటాద్రినగర్, సూరారంకాలనీ ప్రాంతాల్లో అక్రమ కెమికల్ గోదాంలు, పరిశ్రమలు నివాస ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇక్కడ నివాసిస్తున్న ప్రజలు ఈ కెమికల్ వాసనలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రకరకాల చిన్న పరిశ్రమల నుంచి వచ్చే ధ్వని కాలుష్యంతో నిద్రకు దూరమవుతున్నామన్నారు. జీడిమెట్ల, కాజీపల్లి, బొంతపల్లి, బొల్లారం పారిశ్రామికవాడల్లోని కెమికల్ కంపెనీల నుంచి కెమికల్ వ్యర్థాలను తీసుకువచ్చి ఇక్కడ ఉన్న నాలాలో కొందరు డంప్ చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న వీటిపై చర్యలు తీసుకోవాలని నివాస ప్రాంతాల్లో కెమికల్ గోదాంలు ఏర్పాటు చేయడంతో అనేకసార్లు అగ్ని ప్రమాదాలు సంభవించి భారీగా ఆస్తి, ప్రాణనష్టం కూడా సంభవిస్తోందన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమ గోదాములు, పరిశ్రమలను తొలగించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు వాటిని సక్రమం చేస్తూ పన్నులు వసూలు చేస్తుండటంతో వారికి బలం చేకూరుతోంది. తక్షణమే నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమికల్ గోదాములు, పరిశ్రమలను తొలగించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా స్థానిక ప్రజలు కోరుతున్నారు.



నివాస ప్రాంతాల్లో అక్రమ కెమికల్ గోదాములు



గంపలబస్తీలోని నాలాలో పారుతున్న కెమికల్స్

చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతాం



రామిరెడ్డినగర్, సుభాష్ నగర్ ప్రాంతాల్లోని నివాస ప్రాంతాల్లో వెలసిన అక్రమ కెమికల్ గోదాములు, పరిశ్రమలను తొలగించాలి. గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. విషవాయువులు పీల్చి అనారోగ్యాల పాలవుతున్నాం. చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతాం.

- మల్లారెడ్డి, రామిరెడ్డినగర్

చర్యలు తీసుకుంటాం

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రామిరెడ్డినగర్, గంపలబస్తీ, సుభాష్‌నగర్ నివాస ప్రాంతాల్లో వెలిసిన అక్రమ కెమికల్ గోదాములు, పరిశ్రమలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటాం. ఎంతటి వారైన ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలి.

- వి.నర్సింహ, డిప్యూటీ కమిషనర్, కుత్బుల్లాపూర్

సమగ్ర కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : కూన

షాపూర్‌నగర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు కుటుంబ సమగ్ర సర్వే చేసి, స్టిక్కర్ అతికించారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల సర్వేను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రమంతా సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. సర్వే చేసేందుకు వచ్చే అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండి, ప్రతీ కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా వారికి సహకరించాలన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి వివిధ కాలనీల్లో నెలకొన్నా సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు.



స్టిక్కర్ వేసిన అనంతరం కూన శ్రీశైలంగౌడ్

బీజేపీ సభ్యత్వ నమోదు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వివేక్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ కార్యక్రమానికి కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో 50వేలకు పైగా సభ్యత్వాలు జరిగాయని, 8800002024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే లింకు వస్తుందని, అందులో వివరాలు నమోదుచేసి కూడా జాయిన్ కావచ్చన్నా రు. సభ్యత్వం తీసుకొని దేశంలో బీజేపీని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో భగవంత్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

బాలానగర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మూసాపేటకు చెందిన నూకరా జు, మరో మహిళ ఇందిర కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవే ట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు చికిత్సకోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా నూకరాజు రూ.18000, ఇందిరకు రూ. 24,000 మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బహదూర్‌పల్లి వార్డులో కొనసాగుతున్న సమగ్ర కుల సర్వే

దుండిగల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ పరిధిలో బహదూర్‌పల్లి వార్డులో కొనసాగుతున్న సమగ్ర కుల సర్వేను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త గురువారం సందర్శించారు. సిబ్బందిని సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 9 లోపు ప్రతీ ఇంటికి సర్వే స్టిక్కర్ అంటించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ సర్వేలో పాల్గొన్న కమిషనర్ సత్యనారాయణరావు. స్పెషల్ ఆఫీసర్ బాబూ మోజెస్ ఈ సర్వే సందర్భంగా మున్సిపాలిటీని 239 ఎన్యూమరేటర్ బ్లాక్‌లుగా విభజించడం జరిగిందన్నారు. 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పు, మొత్తం 24మంది సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సునంద, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



సర్వే వివరాలను తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ రాధిక

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

హైదరాబాద్ సిటీ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి పేకాట స్థావరాలపై వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేసి, 13 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్‌కు చెందిన ఎన్నపూసల మల్లారెడ్డి ఫిల్మ్‌నగర్ పరిధిలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నాడు. యూసఫ్‌గూడకు చెందిన మహ్మద్ నయీముద్దీన్‌కు జూబ్లీహిల్స్ పరిధిలో పేకాటశిబిరం ఉంది. బుధవారం రాత్రి ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్య తన టీమ్‌తో రెండు స్థావరాలపై దాడులుచేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు.. జూబ్లీహిల్స్‌లో ఏడుగురు, ఫిల్మ్‌నగర్ పరిధిలో ఆరుగురు మొత్తం 13మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1.33లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు

గాజులరామారం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రెవెన్యూ అధికారులు ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దేవేందర్‌నగర్ ప్రభుత్వ సర్వే నంబరు 12లో కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ అబ్దుల్ రెహ్మన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలీమ్ గురువారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

దేవేందర్‌నగర్‌లోని ప్రభుత్వ సర్వే నంబరు 329/1,342ల్లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూముల్లో కూడా త్వరలోనే బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.





స్కూటీ అదుపు తప్పి వ్యక్తి మృతి

దుండిగల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి క్రాంతినగర్‌కు చెందిన ఎ.ఉపేందర్‌రెడ్డి(53)- స్కూటీపై వెళుతూ గురువారం మధ్యాహ్నం గండిమైసమ్మ చౌరస్తాకు కొద్ది దూరంలో వేదిక ఫంక్షన్‌హాల్ వద్ద బండి అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ విషయాన్ని మృ తుని కుమారుడు హేమంత్‌కు స్థానికులు సమాచారమందించగా అతడు ఆస్పత్రిలో ఉన్న తండ్రి వద్దకు వచ్చేసరికి, అప్పటికే మృతి చెందడంతో కన్నీరు మున్నీరయ్యాడు. ఈ మేరకు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తండ్రికి అప్పుడప్పుడు ఫిట్స్ వస్తాయని, గురువారం కూడా స్కూటీపై వెళుతూ ఫిట్స్ వచ్చి కిందపడి ఉంటాడని పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.



ఉపేందర్‌రెడ్డిని అంబులెన్స్‌లో తరలిస్తున్న స్థానికులు

శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు



జేసీబీతో విస్తరణ పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

షాపూర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జంక్షన్ల విస్తరణలో భాగంగా షాపూర్‌నగర్, గాజులరామారం చౌరస్తాలో ప్రధాన రహదారికి ఇరువైపులా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగున్నాయి. ఇప్పటికే ఒకవైపు పనులు పూర్తి చేయగా, రెండో వైపు విస్తరణ పనులను నిర్వహిస్తున్నారు. ఇవి పూర్తి చేసిన తరువాత పలు కూడళ్లలో జంక్షన్లను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. షాపూర్‌నగర్‌లోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ నుంచి షాపూర్‌నగర్ చౌరస్తా వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. దీనికోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులు డబ్బాలు తొలగించారు. ఇది పూర్తి అయితే ట్రాఫిక్ కొంతమేర తగ్గుతుందనే ఆశాభావాన్ని స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి బండలో పర్యటించిన భరత్ సింహారెడ్డి



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న భరత్ సింహారెడ్డి

దుండిగల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ రంగారెడ్డిబండలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి స్థానికులతో కలసి పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకురాగా ఫోన్‌లో అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

పార్కులను అభివృద్ధి చేయండి : సీపీఐ

కుత్బుల్లాపూర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో అనేకసార్లు ప్రజావాణిలో పార్కులను అభివృద్ధి చేయాలని వినతి పత్రాలు అందించినా సంబంధిత అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. జగద్గిరిగుట్టలోని రాజీవ్‌గృహకల్పలోని పార్కులు నిరుపయోగంగా ఉన్నాయని, అందులో మట్టి, వ్యర్థాలు వేస్తున్నారన్నారు. రాత్రి సమయంలో గంజాయి, మందుబాబులకు అడ్డాలుగా మారాయని పేర్కొన్నారు. అదేవిధంగా రాజీవ్‌గృహకల్పలో రోడ్డుకు ఇరువైపులా డబ్బాలు వేసుకుని అక్రమంగా వ్యాపారాలు సాగిస్తున్న కొందరు ఈ స్థలాన్ని కబ్జా చేయడానికి చూస్తున్నారని, దీనికి జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ హస్తం ఉందని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగద్గిరిగుట్ట రోడ్డునంబర్ 1లో సీసీరోడ్డు ధ్వంసమైందని, కొత్తరోడ్డు నిర్మించాలని కోరగా తప్పకుండా పరిశీలిస్తామని ఉపకమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, సహదేవ్‌రెడ్డి, ఇమామ్, వెంకటేష్ పాల్గొన్నారు.



గాజులరామారం డీసీ మల్లారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు



● మర్యాద పూర్వక కలయిక




నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ సబేర్ అలీని ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 11వ డివిజన్ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- నిజాంపేట్ (ఆంధ్రజ్యోతి)

వాహనదారులకు ప్రమాదాల గురించి అవగాహన

● అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు

దుండిగల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వాహనదారులు నూతన చట్టాల ప్రకారం నడుచుకోవాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. గురువారం కొంపల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబరు ప్లేట్ లేని ఆటోలు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలను, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే ఆటో డ్రైవర్లను గుర్తించి, ప్రమాదాల గురించి అవగాహన కల్పించి జరిమానా విధించారు. అనంతరం నంబరు ప్లేట్ లేని ఆటోలపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్యామ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న సీఐ